# పత్రికా ప్రకటన

తేది.12.02.2018.

## నకిలీ డాక్యుమెంట్లతో విలువైన స్థలాన్ని సొంతం చేసుకునేందుకు ప్రయత్నించిన సూత్రదారులు, పాత్రదారులు అరెస్ట్

పటమట పోలీస్‌స్టేషన్ పరిధి, రామచంద్రానగర్‌లో సుమారు రూ. 6 కోట్ల విలువైన స్థలాన్ని నకిలీ డాక్యుమెంట్లను సృష్టించి సొంతం చేసుకునేందుకు ప్రయత్నించిన మొత్తం 10 నిందితులను ది. 12. 02. 2018న పటమట పోలీసులు అరెస్ట్ చేసి, నకిలీ డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకోవడం జరిగింది.

సూర్యారావుపేట, ప్రకాశంరోడ్డులో నివాసం ఉండే యేపూరి మధుసూధనరావు (83) వృత్తిరీత్యా డాక్టర్. మధుసూధనరావు గారి ఇద్దరి కుమార్తెల పేరు మీద మరియూ నాదెండ్ల మాధవ రావు గారి కుమార్తె పెరుమీద సుమారు 1484 చ॥ గజాల స్థలం కలదు. తన ఇద్దరు కుమార్తెలు ఉద్యోగ రీత్యా విదేశాల్లో ఉండటం వలన సంబంధిత స్థలానికి మధుసూధనరావు జి.పి. హోల్డర్‌గా వ్యవహరిస్తున్నాడు. మధుసూధనరావు తాను కొనుగోలు చేసిన స్థలాన్ని 2012 సం॥లో అరుణా మోటార్స్ కంపెనీకి 2017 సం॥ వరకు లీజుకు ఇచ్చి అగ్రిమెంట్ చేసుకోగా, అరుణా మోటార్స్ కంపెనీ వారు సుద్దపల్లి గోపి కమలాకర్ అలియాస్ గోపి అనే వ్యక్తిని అక్కడ వాచ్‌మెన్‌గా పెట్టినారు, సంబంధిత స్థలంలో గతంలోనే నిర్మించిన చిన్న రేకుల షెడ్డులో తన తల్లి సుద్దపల్లి విజయకుమారి మరియు తండ్రి సుద్దపల్లి శివయ్యలతో కలసి నివాసం ఉంటున్నాడు. 2017 సంవత్సరంలో అరుణా మోటార్స్ వారు ఈ స్థలాన్ని కాళీ చేసి వేరే చోటుకు తరలి వెళ్ళారు.

ఈ క్రమంలో సంబంధిత స్థలాన్ని సొంతం చేసుకుని విక్రయించాలనే ఉద్దేశ్యంతో ఒంగోలుకు చెందిన మందాడి ఆదిరెడ్డి, రవి, సందిపోగు రవీంద్ర అలియాస్ బుజ్జి అనే వ్యక్తులు పథకం పన్నారు. పథకంలో భాగంగా ప్రకాశం జిల్లా భగవాన్‌రాజు పాలెం చెందిన నార్నె పోతురాజు అనే వ్యక్తిని తెరపైకి తీసుకువచ్చి, అతనే సంబంధిత స్థలానికి యజమానిగా నకిలీ డాక్యుమెంట్లు సృష్టించారు. తాము వేసిన పథకంలో అనుకూలంగా వ్యవహరిస్తే పోతురాజుకు కొంత నగదు ఇస్తామని ఒప్పించారు. అలాగే సుద్దపల్లి గోపి కమలాకర్, సుద్దపల్లి విజయకుమారిని సంప్రదించి పోతురాజు అనే వ్యక్తే తమను సంబంధిత స్థలంలో వాచ్‌మెన్‌లుగా నియమించినట్లు చెబితే వారికి డబ్బు ఇస్తామని చెప్ప ఒప్పించారు. అనంతరం ఆదిరెడ్డి మరియు రవీంద్రలు కలసి అబ్దుల్లా అనే రియలెస్టేట్ బ్రోకర్ ద్వారా ఖాజా మధుసూదరావు అనే వ్యక్తికి రూ. 1. 10 కోట్లకు విక్రయించేందుకు అగ్రిమెంట్ చేసుకుని అడ్వాన్సుగా రూ. 10 లక్షలను తీసుకోవడం జరిగింది.

(మిగతాది రెండవ పేజీలో…)

తదనంతరం అది నకిలీ డాక్యుమెంట్ అని తెలిసినా తక్కువ ధరకు స్థలం వస్తుందని డబ్బుపై ఆశతో ఖాజా మధుసూధనరావు మిగతావారితో చేతులు కలిపాడు. కొందరు వ్యక్తులు తన స్థలాన్ని విక్రయించేందుకు ప్రయత్నం చేస్తున్నారని తెలుసుకున్న అసలు స్థలం యజమాని అయిన డా॥ యేపూరి మధుసూదనరావు, తన స్థలంలో వాచ్‌మెన్‌లుగా నివాసం ఉంటున్న గోపి కమలాకర్ మరియు సుద్దపల్లి విజయకుమారిలను సంప్రదించి తక్షణం ఖాళీ చేయమని చెప్పడం జరిగింది. ఈ క్రమంలో పోతురాజు సంబంధిత స్థలానికి యజమానిగా మరియు అద్దెదారునిగా విజయయకుమారి ఆ స్థలంలోని షెడ్డులో అద్దెకు ఉంటున్నట్లు సృష్టించి ముందుగా అనుకున్న పథకం ప్రకారం కోర్టులో దావా వేయడం జరిగింది. ఈ క్రమంలో డాక్టర్ మధుసూదనరావు జరుగుతున్న పరిణామాల గురించి తెలియజేస్తూ పటమట పోలీస్‌స్టేషన్‌లో నార్నె పోతురాజు మరియు విజయకుమారిలపై ఫిర్యాదు చేయగా, పటమట పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేసి సమగ్ర దర్యాప్తు చేపట్టడం జరిగింది.

ఈ కేసును అన్ని కోణాల్లో క్షుణ్ణంగా దర్యాప్తు చేసి, ఈ కేసులో 1) మందాడి అదిరెడ్డి, 2) సందెపోగు రవీంద్ర అలియాస్ బుజ్జి, 3) నార్నె పోతురాజు, 4) సుద్దపల్లి విజయకుమారి, 5) సుద్దపల్లి గోపి కమలాకర్, 6) షేక్ అబ్దుల్లా, 7) నక్కా వీరకుమార్, 8) మర్రి రవీంద్ర, 9) ఖాజా మధుసూధనరావు, 10) షేక్ సిరావుద్దీన్ అలియాస్ దిలీప్ కుమార్ మరియు 11) వెల్లంకి సుధాకర్‌లను నిందితులుగా గుర్తించడం జరిగింది. ఈ కేసులో మందాడి ఆదిరెడ్డి మినహా పైన పేర్కొన్న 10 మంది నిందితులను అరెస్ట్ చేసి, నకిలీ డాక్యుమెంట్లు, పోతురాజు మరియు ఖాజా మధుసూదనరావు మధ్య జరిగిన ఎగ్రిమెంట్లు, సుద్దపల్లి విజయకుమారి మరియు నార్నె పోతురాజుల మధ్య జరిగిన ఎగ్రిమెంట్లు, నకిలీ డాక్యుమెంట్లపై పోతురాజు అప్లై చేసుకున్న లోనుకాపీలు స్వాధీనం చేసుకోవడం జరిగింది.

ఈ కేసులో నకిలీ డాక్యుమెంట్లతో పోలీసువారిని, కోర్టును, మున్సిపల్ అధికారులను మరియు బ్యాంకులను కూడా పైన తెలుపబడిన వారందరూ తప్పుదోవ పట్టించి కుట్రపన్ని ఈ స్థలాన్ని ఆక్రమించుకోవాలని ప్రయత్నం చేశారు.

విజయవాడ నగరంలో నకిలీ డాక్యుమెంట్లతో భూములను సొంతం చేసుకోవాలనుకునే వ్యక్తులపై విజయవాడ పోలీస్ శాఖ తీవ్రమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఎవరైనా వ్యక్తులు ఈ తరహా నేరాలకు పాల్పడితే వెంటనే పోలీసులకు సమాచారం అందించిన పక్షంలో అటువంటి వారిపై తగు విధంగా చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

--xx--